News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :206 | ఖమ్మం | మంగళవారం, సెప్టెంబర్ 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం
- కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తాము వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని వెల్లడి
- సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి,

వివరాలు 2లో..



## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

- సీజేపీ నిరసనలపై నిషేధానికి సుప్రీం నిరాకరణ
- సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ
- ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడి
- విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

- వెయ్యి రోజులుగా పనిచేస్తూనే ఉన్నా: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రతిపక్ష నాయకుడు పేదల కోసం ఒక్క గంట కూడా పనిచేయలేదు
- ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి
- ఇందుకోసం జిల్లాల్లో బైక్ ర్యాలీలు, 6న హైదరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేయాలి
- లేదంటే 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావాలి
- ఎవరేం చేశారో చర్చిద్దాం.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
- మూసారాంబాగ్ హైలెవల్ వంతెన ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన

వివరాలు 2లో..



## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ల రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నటు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు

# విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



- హైదరాబాద్‌లో యూనివర్సిటీ అఫ్ లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ క్యాంపస్‌లు
- లండన్, యూఎస్ యూనివర్సిటీలతో ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్‌లో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలకు నిర్దేశం
- గ్లోబల్ సమ్మిట్‌లో విద్య, క్రీడా సంస్థలపై ట్రాక్ ఏర్పాటుకు సూచన

హైదరాబాద్

హైదరాబాద్‌కు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు రాబోతున్నాయి. అమెరికా, లండన్ వెళ్లకుండా మహానగరం నుంచే విదేశీ విద్య చదివే అవకాశం రానుంది. ఇటీవల లండన్, అమెరికా పర్యటనలో ప్రభుత్వం పలు యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది. విదేశీ విద్యా సంస్థలతో ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వివిధ యూనివర్సిటీలతో జరిగిన ఒప్పందాలు, చర్చలను అధికారులు సీఎంకు వివరించారు. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య, యూనివర్సిటీ ఆఫ్ లండన్... భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. లండన్ స్కూల్ ఆఫ్

వివరాలు 2లో..



## ఫిర్యాదు చేయలేం.. కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

- అందుబాటులో లేని 6, 7, 8 ఫారాలు
- ప్రింటింగ్ బాధ్యతలు ఈఆర్వోలకు
- పట్టించుకోని యంత్రాంగం
- మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో చేసుకోవాలంటూ సూచనలు
- పత్రాలు అందుబాటులో లేక ఓటర్ల ఇక్కట్లు
- ఆదేశాలు జారీ చేసినా అంతంతే

హైదరాబాద్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పునకు కావాల్సిన ఫారాలు 6, 7, 8 అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి పోలింగ్ బూత్ అధికారి (బీఎల్‌వో) వద్ద ఈ పత్రాలను ఉంచాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేసినా కూడా ఇది ఎక్కడా అమలు కావడం లేదు. నోటీసులతో పాటు ఇతర ఫారాల ప్రింటింగ్ బాధ్యతలను జిల్లాల వారీగా ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలకు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం

వివరాలు 2లో..

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబం నుంచి ఒక్కరైనా ఉన్నారా అని నిలదీశారు. కేసీఆర్ పాలనలో కొందరు కలిసి రూ. లక్ష కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ఈ వెయ్యి రోజుల్లో వేతనంగా రూ. 1.24 కోట్లు, వాహనాలు, సెక్యూరిటీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 21 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగైనా ఏడాదిపాటు విధులకు హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారని.. మరి ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్‌ను ఏం చేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వాలు విఫలమవడం చూస్తాం కానీ.. ఇక్కడ ప్రతిపక్ష నాయకుడే పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో మండలాలు, జిల్లా కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 6న ఇందిరా పార్క్ వద్ద కేసీఆర్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టాలని.. 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ధైర్యముంటే కేసీఆర్ వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. పదేళ్లలో కేసీఆర్ ఏం చేశారో వెయ్యి రోజుల్లో తాను ఏం చేశానో చర్చిద్దామన్నారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే తన వెయ్యి రోజుల పాలనను వైఫల్యమంటున్నారని.. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలన్నింటినీ తాము కొనసాగిస్తున్నామని సీఎం గుర్తుచేశారు.

### విధ్వంసం నుంచి వికాసం వైపు..

విధ్వంసమైన తెలంగాణను ఒక్కొక్కటిగా కూడదీసుకుంటూ వికాసం వైపు నడిపిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 27.50 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని.. ప్రభుత్వ బడుల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితిని ఎవరూ ఊహించి ఉండరన్నారు. గత పదేళ్లలో గ్రూప్--1, 2, 3, 4 పరీక్షలతోపాటు పోలీసు, ఉపాధ్యాయ, వైద్య, నర్సింగ్ తదితర ఏ శాఖలోనూ ప్రభుత్వ నియామకాలు చేపట్టలేదని సీఎం రేవంత్ ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల వ్యవధిలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అప్పుల్లేని రైతులు ఉన్నారని నీతి ఆయోగ్ చెబుతోందని సీఎం అన్నారు.

### టిమ్స్ ఆసుపత్రులకు ప్రముఖుల పేర్లు..

రాష్ట్రంలోని టిమ్స్ ఆసుపత్రులకు ప్రముఖ తెలంగాణ నేతల పేర్లు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.




ఇందులో భాగంగా సనత్‌నగర్ టిమ్స్‌కు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేరు, అల్వాల్ టిమ్స్‌కు టి. అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్ టిమ్స్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెడుతున్నట్లు వెల్లడించారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తూ, గత 30 నెలల్లో పేదల ఆరోగ్యం కోసం రూ. 5,200 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కేసీఆర్ తన పాలనలో కూలిపోయే దశలో ఉన్న ఉస్మానియా ఆసుపత్రిని కూడా కొత్తగా నిర్మించాలనే ఆలోచన చేయలేదని, ఏనాడైనా పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన భావించారా అని ప్రశ్నించారు.

### వారంతా నా కుటుంబ సభ్యులే

'ఉద్యోగ సంఘాలు నన్ను బెదిరిస్తున్నాయి.. కాదు కాదు, వారంతా నా కుటుంబ సభ్యులే. వారి సమస్యలను నేను పూర్తిగా అర్థం చేసుకుంటా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత 32 నెలల పాలనలో ఏ ఒక్క నెలైనా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వకుండా ఆపేశానేమో ఉద్యోగులంతా ఆలోచించాలని కోరారు. 'ఒకప్పుడు చెక్కులు బౌన్స్ అవుతున్నాయని, సిబిల్ స్కోర్ పడిపోతోందని ఉద్యోగ సంఘాల నేతలే చెప్పారు. కానీ 2024 జనవరి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే వేతనాలు ఇస్తున్నాం. ఆనాడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలకోసారి ఇచ్చే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రతి నెలా 5వ తేదీలోపే వేతనాలు జమ అవుతున్నాయి. అధికారులు ఎక్కడైనా అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని కూడా చెప్పాను'అని సీఎం స్పష్టం చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచడంతో, వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ భారం 2024 నుంచే తనపై పడిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నెలకు వెయ్యి మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా, ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల వరకు చెల్లించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 వేల కోట్ల బకాయిలను వదిలి వెళ్లినా ఉద్యోగుల బాధలను చూసి మిగతా పనులన్నీ పక్కన పెట్టి వంద రోజుల్లోనే రూ.6 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను విడుదల చేశామని సీఎం గుర్తుచేశారు. గత ప్రభుత్వం పీఆర్సీ ఇవ్వకపోయినా తాము ఇచ్చామని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రతా కార్డులు లేకపోతే నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు వాటిని పునరుద్ధరించామని చెప్పారు.ఆర్టీసీ కార్మికులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం కింద గత 32 నెలల్లో ఆర్టీసీకి రూ. 11 వేల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యేలు వెంకటేశ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీగణేష్, నవీన్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు.

# 100 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్టేడియం


**హైదరాబాద్ :** హైదరాబాద్ క్రీడా రంగంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ స్టేడియంలో 1.32 లక్షలకుపైగా ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యం ఉండేలా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ఉన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంతో పోటీ పడనుంది. ఈ భారీ స్టేడియాన్ని రంగారెడ్డి జిల్లాలోని ముచ్చెర్ల సమీపంలోని భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో హైదరాబాద్‌కు కీలక పట్టణ విస్తరణ కేంద్రంగా మారనున్న ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే ప్రణాళికల్లో భాగంగా ఈ స్టేడియాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ప్రధాన రహదారి మార్గాలతో అనుసంధానం ఉండేలా ప్రాజెక్ట్‌ను రూపొందించనున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభంగా చేరుకునే విధంగా కనెక్టివిటీని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఏడాది డిసెంబర్‌లో శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది తేదీ, నిర్మాణ సంస్థ, పూర్తి ప్రాజెక్ట్ షెడ్యూల్ వంటి అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం



భూమిని సమకూర్చనుండగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్మాణం, నిర్వహణకు నిధులు సమకూర్చే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ మోడల్‌పై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్రికెట్ స్టేడియంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీలో మరిన్ని క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. భారీ అంతర్జాతీయ మ్యాచ్‌లు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించగల సామర్థ్యంతో స్టేడియం ఏర్పడితే హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకం, అంతర్జాతీయ ఈవెంట్ల పరంగా మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉంది.

# 40 కోట్ల టెండర్‌కు రెండున్నర కోట్ల అమ్యామ్యాలు...

**హైదరాబాద్ :** వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న పర్వాలేదు. ఈ సామెతను గడిచిన కొన్ని సంవత్సరాలుగా మహిళ ఐఏఎస్ అధికారి నిజం చేసి చూపిస్తున్నారు. చూపించడమే కాదు దర్జాగా కోట్లను తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఇదంతా కూడా వాట్సప్ కాల్ ద్వారా ఆమె చేసి చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ శాఖలో ఆ మహిళా అధికారి కీలకంగా ఉండేవారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుపొందిన జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరించారు. ఆ తర్వాత ఆమె ఒక శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్నారు. ఈ శాఖలో రకరకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటాయి. గతంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక సంస్థకు ఆమె కాంట్రాక్టు కట్టబెట్టారు. ఏకంగా 40 కోట్ల టెండర్ ఆ సంస్థకు అందే విధంగా చూశారు. అప్పటినుంచి ఆ సంస్థ అధిపతులకు.. ఆ మహిళ ఐఏఎస్ అధికారికి ఫెవికాల్ సంబంధం ఏర్పడింది. ఆ అధికారికి.. కంపెనీకి మధ్య వ్యవహారాలు చక్కబెట్టడానికి ఒక ఏడి స్థాయి అధికారి పనిచేసేవారు. గులాబి పార్టీ..



ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఎవరు ఉన్నా సరే ఆ శాఖకు సంబంధించిన కాంట్రాక్ట్ మొత్తం ఆ కంపెనీకి దక్కుతుంది. పైగా ఎటువంటి నిబంధనలు పాటించే అవకాశం లేకుండానే ఆ మహిళా అధికారి ఆ సంస్థకు టెండర్ దక్కే విధంగా చూస్తుంటారు.ప్రభుత్వ మారినప్పటికీ.. అధికారులు మారినప్పటికీ ఆ మహిళ ఐఏఎస్ అధికారి మాత్రం ఆ శాఖలోనే ఉంటారు. పైగా ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్ట్ దక్కే విధంగా చూస్తుంటారు. ఇలా కాంట్రాక్ట్ దక్కేలా చూసినందుకు ఆ కంపెనీ ఆ మహిళా అధికారికి ఏకంగా 2.5 కోట్లు చెల్లించినట్టు తెలుస్తోంది. రెండు విడతలుగా అది కూడా నగదు రూపంలో ఆ మహిళ అధికారికి ఆ కంపెనీ నిర్వాహకులు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఇదంతా కూడా కేవలం వాట్సాప్ కాల్ ద్వారా జరిగిపోవడం మరింత విశేషం. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ. ఆ మహిళా అధికారి ఆ శాఖలో ఉంటుంటారు. ఆమెను బదిలీ చేసే సాహసం ఏ ప్రభుత్వం కూడా చేయదు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతిని రూపుమాపడానికి ప్రయత్నాలు చేస్తోంది. అవినీతి అధికారులను అరెస్ట్ చేయిస్తుంది. వారి ఆస్తులను బయటపెడుతున్నది. అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఇటువంటి మహిళా అధికారులు ఏమాత్రం భయం లేకుండా సంపాదిస్తున్నారు అంటే వారి వెనుక బలమైన అండ ఉందని అర్థం. మరి ఇటువంటి అండలను ఏ విధంగా తొలగిస్తారు.. అవినీతి అధికారులను ఏ విధంగా శిక్షిస్తారు అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.

## విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

-మొదటిపేజీ తరువాయి

ఎకనామిక్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ ప్రతినిధులతో జరిగిన చర్చలపై చర్చించారు. ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ కూడా హైదరాబాద్‌లో స్వల్పకాలిక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించేందుకు అంగీకరించింది. ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల సీనియర్ అధికారుల కోసం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ కోర్సులను జరగనున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ రైజింగ్ బృందం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీ×), లండన్ బిజినెస్ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్ ప్రతినిధులతో కూడా చర్చలు జరిపింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో రాష్ట్రంలో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరిగాయి.

### భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు

అమెరికా పర్యటనలో నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీతో పాటు వర్జీనియా టెక్ యూనివర్సిటీ ప్రతినిధులతో సమావేశమై.. పలు కీలక ఒప్పందాలు చేసుకున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్జీనియా టెక్ రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన, భవిష్యత్తు ఉద్యోగాలకు ఉపయోగపడే విద్యా విధానాలను తీసుకురావడంపై సహకరించనుంది. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి నాలెడ్జ్ హబ్ ఏర్పాటు కసరత్తును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుతో పాటు.. సర్టిఫికెట్ కోర్సులు, ప్రత్యేక కోర్సులు హైదరాబాద్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యానికి తెలంగాణ రైజింగ్ బృందం పర్యటన పెద్ద బలం ఇచ్చిందని సీఎం అన్నారు. తెలంగాణ యువత, పిల్లలకే కాకుండా దేశంలోని విద్యార్థులకు కూడా ప్రపంచస్థాయి విద్య అందేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌కు తానే నాయకత్వం వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచస్థాయి విద్యాసంస్థల కోసం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ విద్యాసంస్థలు, క్రీడా సదుపాయాలు రాష్ట్ర అభివృద్ధిపై చూపే ప్రభావంపై ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరిన్ని జీసీసీల రాక : ఇప్పటికే నాలెడ్జ్ ఎకానమీలో కీలక స్థానంలో ఉన్న హైదరాబాద్... గ్లోబల్ నాలెడ్జ్ హబ్ ఏర్పాటైతే మరిన్ని జీసీసీలు, కంపెనీలు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచస్థాయి విద్యాసంస్థల స్వల్పకాలిక కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను నవంబరు నుంచి ప్రారంభించనున్నట్లు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఛైర్‌పర్సన్ శాంతికుమారి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌కు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామని సీఎం సలహాదారుడు రామకృష్ణారావు తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### లేనిపోని విమర్శలు చేస్తున్నారు

తుంగతుర్తి, కేసముద్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేటప్పుడు కులం, మతం, పార్టీ ఏమీ అడగమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో ఓట్లే అడగమని తేల్చి చెప్పారు. అబద్ధాలరావు తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు బీఆర్?ఎస్? నేతలను నమ్మరన్నారు. వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే తమ లక్ష్యమన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి, 125 ఏళ్లుగా తెలంగాణలో భూ సర్వే జరగలేదని తెలిపారు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అక్కడే పదేళ్ల పాటు పని చేశారని ఆరోపించారు. సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడి గుమ్మం వరకు చేరుస్తున్నామని, పదేళ్లు మీరేం చేశారో వెయ్యి రోజుల్లో తాము ఏం చేశామో ప్రజలే చెబుతారని పేర్కొన్నారు.

"మహబూబాబాద్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. పరిపాలన అంటే ఇలా ఉండాలని జనం అనుకుంటున్నారు. పేదోడి కష్టం తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ ఎన్నిక వచ్చినా ప్రజాప్రభుత్వాన్నే గెలిపిస్తున్నారు. పేదవాడికి అండగా ఉన్నాం కనుకే ప్రతి ఎన్నికలోనూ గెలిపిస్తున్నారు. ఎవరో గగ్గోలు పెడితే మేం పనిచేస్తున్నామని అనుకుంటే అది వారి భ్రమ"

## ఫిర్యాదు చేయలేం..
## కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు ఇప్పటికే అప్పగించారు.

### ఫారాలు లేవని చెప్పిన అధికారులు

నియోజకవర్గాల వారీగా ఈ ఫారాలను ముద్రించుకోవాలని, ఈ బాధ్యతలను ఎన్నికల నమోదు అధికారులకు (ఈఆర్వోలకు) ఇచ్చారు. ఈఆర్వోలు ఈ ప్రక్రియలో కేవలం నోటీసుల ప్రింటింగ్?కే పరిమితం అయ్యారు. ఓటర్లకు కావాల్సిన పత్రాలను ఏదో విధంగా సర్దుబాటు చేయాలని ఏఈఆర్వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లుకు ఈఆర్వోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇది ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో వీరు కూడా ఎక్కువగా పట్టించుకోవడం లేదు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన గ్రామ, వార్డు సభల్లో అందుకు సంబంధించిన ఫారాలు లేవని, మీసేవా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అక్కడి అధికారులు పేర్కొనడం గమనార్హం.

6, 7, 8 ఫారాలు అందుబాటులో లేకపోవడంపై పలు రాజకీయ పార్టీలు సైతం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇటీవల ఓ జిల్లా పరిధిలో ఫారాలు 6, 7, 8 ప్రత్యేకంగా ప్రింటింగ్ చేయడం లేదని, ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లలో తీసుకోవాలని ఓటర్లకు చెప్పాలని స్థానిక ఎమ్మార్వోలకు అనధికారిక ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. దీంతో ఆ జిల్లా పరిధిలో ఎక్కడా వీటికి సంబంధించిన అప్లికేషన్ పేపర్లను అందించడం లేదు. సర్?లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, సర్వే సమయంలో తమ జిల్లా పరిధిలో అక్కడక్కడ మాత్రమే 10 నుంచి 20 మధ్య ఫారం-6ను అందించారని, అవి కూడా ఏమాత్రం సరిపోవని కొంతమంది బీఎల్‌వోలు అంటున్నారు. ఫారం-6, 7తో పాటు డిక్లరేషన్ పత్రాలు కూడా అవసరం అవుతాయని, అవి కూడా ఎక్కడా అందుబాటులో లేవని చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్(క్యూర్) పరిధిలో వీటి అవసరం మరింత ఎక్కువగా ఉండనుంది.

### కొత్తగా నమోదు చేసుకోవాలన్నా

ఈ ఏడాది అక్టోబరు 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరుగా రిజిస్టర్? కావడానికి అవకాశం ఉంది. ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో 73.39 లక్షల మంది ఏఎస్‌డీడీ (చిరునామాలో లేకపోవడం, నకిలీ, వలస వెళ్లడం, మృతి చెందడం) ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఎక్కడైనా ఈ ఓటర్లను పొరపాటున తొలగిస్తే మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

చాలా చోట్ల ఎన్యూమరేషన్ పేపర్లను పంపిణీ చేయకుండానే ఆ ఓటర్లను నేరుగా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చారు. కనీసం మళ్లీ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6తో డిక్లరేషన్ పత్రాలు అందుబాటులో లేకపోతే ఎలా? అనే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. పలువురు ఓటర్లకు గతంలో నివాసం ఉన్నచోటనే ఎన్యూమరేషన్ పత్రాలు అందించడంతో అక్కడే పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. వారు ప్రస్తుతం నివాసం ఉంటున్న అడ్రస్‌కు మార్చుకోవాలంటే ఫారం-8 అవసరం. అలాగే పేర్లలో ఏ చిన్న అక్షర దోషాలు ఉన్నా సరి చేసుకోవాలన్నా ఇదే పత్రం కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ పత్రాలు కూడా ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. ఓటర్ల ముసాయిదా జాబితాలో అనుమానం ఉన్న ఓటర్లను తొలగించాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా ఫారం-7 తప్పనిసరిగా ఉండాలి.

## ధర్మసాగర్ లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం

| ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి , ఏలియా



**సీకే న్యూస్ ఆగస్టు 31 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** , తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారాలతో ధర్మసాగర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ స్మార్ట్ రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ముఖ్యమైనదని ఈరోజు గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డు తీసుకొని వారు మీ రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి మీ స్మార్ట్ రేషన్ కార్డును తీసుకున్న గలరని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొంతశీ కొమరమ్మ, వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషిస్తే, చట్టనిత్య నేరం,

| ఏ,ఎస్,ఐ సమియుద్దీన్




**ఆగస్ట్ 31 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండలం కసాన్ పల్లి తండా లో, సోమవారం నాడు సర్పంచ్ బిక్య నాయక్, అధ్యక్షతన గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు,
ఏ ఎస్ ఐ సమీయోద్దీన్ మాట్లాడుతూ, ఎస్సీ కులం పేరుతో ఉన్నవారిని కులం పేరు పెట్టి దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో , ఉపసర్పంచ్ నిలం రెడ్డి , మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ నాగరాజు , పోలీస్ కానిస్టేబుల్ దుర్గేష్, లక్ష్మణ్ గౌడ్,వార్డ్ సభ్యులు, ప్రజలు శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు,

## ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపించిన కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అలంపూర్ బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయ అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో, మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోదుగంటి ప్రసాద్ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి వారి 355వ ఆరాధన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

| మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని 37వ వార్డ్ శేరెల్లివీధి నందు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠములో శ్రీరాఘవేంద్ర స్వామి వారి 355వ ఆరాధన మహోత్సవం సందర్భంగా బి.యస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్స్. హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజ పంచామృతాభిషేకము తదితర కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి మహా మంగళారతి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకొన్ని మొక్కలు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు కేశవన్న కీ మున్సిపల్ కౌన్సిలర్లకు రాఘవేంద్ర స్వామి చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించి వేద ఆశీర్వాచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, కమ్మరి సునీత,నర్సింహ,గోపాల్ బిఆర్ఎస్ నాయకులు చిత్తారి కిరణ్,కమ్మరి రాము,రామకృష్ణ, కుర్వ రాము,వీరేశ్ ,నర్సింహ,అరుణ్,తిరుమలేష్ శివ గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో కాంగ్రెస్ జోరు.. గ్రామాల్లో కమిటీల హోరు!

- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో మండల కాంగ్రెస్ విస్తృత పర్యటన.. కార్యకర్తల్లో ఉత్సాహం
- గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి నూతన గ్రామ కమిటీల ఏర్పాటు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సీకే న్యూస్, ఆగస్టు 31,ఇల్లందు ప్రతినిధి:**ఇల్లందు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ఆ పార్టీ నాయకులు దృష్టి సారించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మండల రాంమహేష్ ఆధ్వర్యంలో పొచారం తండా, బోయితండా, మాణిక్యారం, ముత్తారపు కట్ట, రొంపేడు, మామిడి గుండాల, సీ.ఎస్.పీ. బస్తీ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాంమహేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రతి గ్రామంలో బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మరింత చేరువ కావడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్న రాంమహేష్, కార్యకర్తల కష్టాన్ని, ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తూ పార్టీని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బానోత్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎట్టి హరికృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇస్లావత్ సతీష్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఇల్లందు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాకటి భార్గవ్, నాయకులు మూతి కృష్ణ, పూనెం సురేందర్, పొచారం తండా సర్పంచ్ వాంకుడోత్ భారతి శ్రీను, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, ఉపేందర్, పడిగ సంపత్, ధారావత్ తులిశ్యా, పాయం కృష్ణప్రసాద్, మోకాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి కలల సాకారం చేసిన.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన ఇంటి దంపతులు

లచ్చగూడెం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం లచ్చగూడెం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శివకృష్ణ - సాయికుమారి నూతనంగా నిర్మించున్న ఇందిరమ్మ ఇంటికి రిబ్బన్ కట్ చేసిన సర్పంచ్ కొప్పుల రజని, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు శాశ్వత గృహాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు. ఈ పథకం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు,మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందేల నాగార్జున,మేకపోతుల రేవతి , జోనల్ ఇంచార్జ్ వంగూరి రమేష్,గ్రామ అధ్యక్షుడు గొడుగు రమేష్, వార్డు సభ్యులు తాళ్ళ రామారావు, తుంగా సుధాకర్, అమర్లపూడి కుమారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొర్లపాటి గురవయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు గురిజాల నరసింహారావు,కొప్పెర రాంబాబు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీరాముల నాగేశ్వరరావు ,కొర్లపాటి మరియదాసు, అంతోని,మేకపోతుల శివ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి.



**హైకోర్టు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ వినతి.**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31**భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని భద్రాచలం బార్ అసోసియేషన్ హైకోర్టు న్యాయమూర్తులను కోరింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జె. శ్రీనివాసరావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీమపాక నగేష్, జస్టిస్ ఖాజా శరత్‌లకు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు.
భద్రాచలం, మణుగూరు పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కేసుల విచారణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో న్యాయవాదులు, కక్షిదారులు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజలకు న్యాయం మరింత చేరువగా, సత్వరంగా అందేలా భద్రాచలాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అలాగే భద్రాచలం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల హాలులో ఏసీలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి, పరిశుభ్రమైన క్యాంటీన్, జిరాక్స్ సదుపాయం తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం ప్రాంత ఆధ్యాత్మిక, చారిత్రక, భౌగోళిక, గిరిజన ప్రాధాన్యతతో పాటు రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1), ఐదో షెడ్యూల్ పరిధిలోని ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని న్యాయవ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, హైకోర్టు న్యాయవాదులు పీవీ కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాది పోకల మోహన్‌కృష్ణ, ముత్యాల ప్రవీణ్, బి. రామకృష్ణ, వలవల సురేష్‌కుమార్, ఏ. రజని, దన్నాన తరుణ్‌నాయుడు, హైమావతి, కళ్యాణ్, మాజీ జీపీ నల్లమోతు రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరు తగిలి పాడి గేదె మృతి.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అగస్టు 31.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచనపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.
గ్రామానికి చెందిన రైతు కొలిచేలిమి జగన్నాథం వయస్సు (45), తండ్రి అబ్బయ్యకు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది.
సోమవారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో గేదె మేతకు వెళ్తుండగా పొలం పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలింది.
విద్యుత్ షాక్‌కు గురైన గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు కుటుంబ సభ్యులు తెలిపారు.
ఘటన జరిగిన వెంటనే రైతు ప్రభుత్వ పశువైద్యాధికారికి ఫోన్ చేసి సమాచారం అందించారు.
పశువైద్యాధికారి సంఘటనా స్థలానికి వచ్చి గేదె మృతికి సంబంధించిన వివరాలను పరిశీలించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.
పాడి గేదె మృతితో రైతు కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినమని చనిపోయిన పాడి గేదే విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ వైర్లు పొలాల పక్కన ప్రమాదకరంగా ఉండటంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత రైతు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.
ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో మరియు ఎం డి ఓ మానవతా దృక్పథంతో స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు జగన్నాథం కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## అంచనాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు





**ప్రజా అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి.. ప్రభుత్వ నిధుల సద్వినియోగమే లక్ష్యం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్, ఆగస్టు 31,** ఇల్లందు ప్రతినిధి : -తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా ఇల్లందు ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన అధ్యక్షతన తెలంగాణ శాసనసభ కార్యాలయంలో అంచనాల కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి వైస్ చైర్మన్ శ్రీ బండా ప్రకాశ్ హాజరై కమిటీ సభ్యులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.
రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపులు, వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రభుత్వ అంచనాలు--వ్యయాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ నిధులు సక్రమంగా, సమర్థవంతంగా వినియోగించేలా తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులు చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, నిధుల వినియోగంపై కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిధులు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరేలా పర్యవేక్షించడం అంచనాల కమిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
సమావేశంలో అంచనాల కమిటీ సభ్యులు, సహచర ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, సుదీర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్‌కు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఘన సన్మానం





**సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 31:** ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో ఇటీవల నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో రజత, కాంస్య పతకాలు సాధించి తెలంగాణకు, దేశానికి గర్వకారణంగా నిలిచిన అంతర్జాతీయ చెస్ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్+) అధికారులు ఘనంగా సన్మానించారు. యూరప్‌లో జరిగిన పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి స్వదేశానికి తిరిగి వచ్చిన రాజా రిత్విక్ సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి, ఐఏఎస్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి శాలువా కప్పి సత్కరించారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ కె. శివసేనారెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో రాజా రిత్విక్ వరుస విజయాలు తెలంగాణ యువతలో ఉన్న అపార క్రీడా ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తూ ప్రపంచ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.

వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలాదేవి మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తూనే అంతర్జాతీయ చెస్ రంగంలో విశిష్ట విజయాలు సాధించడం రాజా రిత్విక్ క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనమన్నారు. కోచ్ శ్రీ ఎన్. రామరాజు, ఉక్రెయిన్‌కు చెందిన సూపర్ గ్రాండ్‌మాస్టర్ అలెగ్జాండర్ గోలోష్చపోవ్ మార్గదర్శకత్వంలో ఆయన సాధిస్తున్న విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన మెన్యూరెస్ ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో రాజా రిత్విక్ 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి అపరాజితుడిగా నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం స్పెయిన్‌లో నిర్వహించిన పోంటెవెడ్రా ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కూడా 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రాజా రిత్విక్ మాట్లాడుతూ, తనకు నిరంతరం ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్లలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరిన్ని విజయాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

తెలంగాణ క్రీడా రంగ ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికలపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న రాజా రిత్విక్‌కు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఊకే శిరీష మృతికి గురుకులంలో నివాళి..



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 31,** హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ దుండగుల చేతిలో హత్యకు గురైన ఊకే శిరీష మృతికి భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో సోమవారం ఘన నివాళులర్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పుణ్యవతి శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉజ్వల భవిష్యత్తు ఉన్న శిరీష దారుణ హత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ఘటనతో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని తెలిపారు. శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో విద్యుత్ స్తంభాలకు బల్బుల ఏర్పాటు.

- రాత్రివేళ వెలుతురు సమస్యకు పరిష్కారం.. గ్రామ ప్రజలకు మెరుగైన భద్రత



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకానిమండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో రాత్రివేళ సరైన వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని స్వయంగా పర్యవేక్షిస్తూ గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేయించారు. ప్రధాన రహదారులు, వీధులు, ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వెలుతురు అందేలా చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తోందన్నారు. రాత్రివేళల్లో వీధుల్లో వెలుతురు అందుబాటులో ఉండటం వల్ల ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండటంతో పాటు, మహిళలు, వృద్ధులు, చిన్నారులకుభద్రతమరింతమెరుగుపడుతుందని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ బల్బులు పనిచేయకపోయినా, వెలుతురు సమస్య ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలిపారు. గ్రామంలో వెలుతురు సౌకర్యం కల్పించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మోసపూరిత హామీలపై సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు



- 3 వ తారిఖు నాడు చేపట్టే కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ రాక
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు, శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి శ్రీ తిప్పన విజయసింహ రెడ్డితో కలిసి సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల. నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 వ తారిఖు నాడు చేపట్టే రైతు సదస్సులలో భాగంగా ఆ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ హాజరుఅవుతారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహ రెడ్డితో పాటు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి,ఎల్లుబెల్లి నాగరాజు, వెంకన్న యాదవ్,రాజబోయిన గోపి యాదవ్, వద్య శివ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరులో మండల స్థాయి ప్రజావాణి



**ఐదు శాఖలకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ,**

**షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 31:**మండల ప్రజా పరిషత్ కొత్తూరు కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డా.సి.హెచ్. అరుంధతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా విద్యుత్ మున్సిపాలిటీ ఇరిగేషన్ పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున మొత్తం 5 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

# సీఎం రిలీఫ్ చెక్కు పేదలకు వరం



**ఆగస్టు 31 (సీ కే న్యూస్) చేగుంట (నార్సింగి)**నర్సంపల్లి గ్రామంలో చామర్తి ప్రభాకర్ కి ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సిఎంఆర్ చెక్ అప్లై చేసుకోగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 38 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద చెక్ మంజూరు చేయడం జరిగింది. ఈరోజు భారత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మగారి సత్తయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పైతరి లాలం, వార్డు మెంబర్ సామర్తి ప్రశాంత్, ఉడుత రవి. మాజీ వార్డ్ మెంబర్ బాబు, లబ్ధిదారులు సామర్తి సత్తవ్వ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## శిరీష మృతదేహానికి బీజేపీ నేతల నివాళులు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** ములకలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన ఆదివాసీ యువతి, నర్సు ఊకే శిరీష భౌతికకాయానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

శిరీష మృతికి కారణమైన నిందితుడు శానాద్ ఉల్లాఖాన్‌తో పాటు ఘటనలో ఇతరుల పాత్రపైనా సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

కుటుంబాని కి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, అర్హత కలిగిన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న మహిళలకు భద్రత పెంచడంతో పాటు మహిళా ఉద్యోగుల వసతి గృహాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని కోరారు.

శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. కుంజా ధర్మా, పోడియం బాలరాజు, కుంజా సంతోష్, తంబళ్ల రవి, స్వాతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం అక్రమ తరలింపుపై ఆర్డీవోకు ఫిర్యాదు

- తేట్టకుంట రేషన్ డీలర్ పై ఆరోపణలు నిజమైతే క్రిమినల్ కేసు నమోదు చేయాలని సివిల్ సప్లై అధికారులకు ఆర్డీఓ ఆదేశాలు జారీ



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి** దామరచర్ల మండలం తేట్టకుంట గ్రామపంచాయతీ పరిధికి చెందిన రేషన్ డీలర్ ఆలంపల్లి చామంతి ప్రస్తుత గ్రామ పంచాయతీ సర్పంచ్ సన్నబియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించి, పట్టుకున్న బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మంగల్ దుబ్బ తండకు చెందిన ధీరావత్ శ్రీను నాయక్ మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డిని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం అక్రమంగా పక్కదారి పడితే, దాని వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందని అంతేకాకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనకు ఓట్లు వేయనందున నేను రేషన్ బియ్యం ఇవ్వనంటూ గ్రామస్తులపైన దురుసుగా మాట్లాడడం చేసేదని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ తరలింపు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదుపై స్పందించిన ఆర్డీఓ రమణారెడ్డి వెంటనే విచారణ చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించిన ఆర్డిఓ ఆరోపణలు విచారణలో వాస్తవమని తేలితే సంబంధిత రేషన్ డీలర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

పేదల బియ్యంపై అక్రమాలకు చెక్ పడేనా..? ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుందనే ఆరోపణలు నిజమైతే, ఇది సాధారణ విషయం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు ఎంత వేగంగా విచారణ పూర్తి చేస్తారు..? ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# నర్సు శిరీష ఘటనపై తీవ్ర ఆగ్రహం నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షుడు ఆంగోత్ ఆంజనేయులు నాయక్ డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సీకే న్యూస్, ఆగష్టు 31, ఇల్లందు ప్రతినిధి : –** తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్న ఆదివాసీ గిరిజన యువతి శిరీషపై జరిగిన దారుణ ఘటనపై సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షుడు ఆంగోత్ ఆంజనేయులు నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలిని చిత్రహింసలకు గురిచేసి దారుణానికి ఒడిగట్టిన నిందితుడు షానాదుల్లా ఖాన్‌పై పోలీసులు అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదివాసీ గిరిజన బిడ్డకు జరిగిన ఈ దారుణ అన్యాయంపై తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, తక్షణ న్యాయం, ఆర్థిక సహాయం మరియు పూర్తి భద్రత కల్పించాలని కోరారు.

కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, నిందితుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలని, అప్పుడే శిరీష ఆత్మకు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం


- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 31:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలలో పలు గ్రామాలలో పేదలు, ప్రజలకు ఆపన్నులను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో పాటు ఎల్‌వోసీలను ఎమ్మెల్యే శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం నందిగామ గ్రామ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ మాట్లాడుతూ.. పేదల పక్షాన నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నందిగామ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు.

ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం వల్ల పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని కొమ్ము కృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే శంకర్ చేస్తున్న కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ప్రజా ప్రతినిధులు, పలువురు నేతలు, లబ్ధిదారులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం



**ఆగస్ట్ 31 (సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం పదవి విరమణ సందర్భంగా చేగుంట మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చంద్రుడు స్రవంతి సతీష్, పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, పులిమామిడి సర్పంచ్ రావిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉల్లి తిమ్మాపల్లి సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, చందాయి పేట సర్పంచ్ తాలుక మహేశ్వరి సాయిబాబా, కిష్టాపూర్ సర్పంచ్ అక్కల జ్యోతిశ్రావణ్ కుమార్, పెద్ద శివునూరు సర్పంచ్ ఎర్ర నర్సింలు వల్లభాపూర్ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, చిటోజిపల్లి సర్పంచ్ లక్ష్మీ నరసయ్య పొలంపల్లి మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, సర్పంచులు మాట్లాడుతూ మంచి ఆదర్శంగా సర్పంచులకు ప్రతి విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ సాయసాకారాలు అందించారు, గ్రామాల అభివృద్ధికి సలహాలు సూచనలు అందిస్తూ ఈరోజు మా పాలనలో మంచి గుణవంతుడునీ కోల్పోతూ పదవి విరమణ చేయడం మా మధ్యలో నుండి వెళ్లిపోవడం చాలా బాధాకరం, ఒక విధంగా సంతోషకరంగా ఇలాంటి అధికారులు మండల్ లో అందరూ ఈ విధంగా మాకు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆశిస్తూ శ్రీశైలం మరోసారి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు,

# సీఎం సహాయనిధి పేదలకు వరం

రూ.27 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**సి కే న్యూస్,పాలకుర్తి :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు మంజూరైన సుమారు రూ. 27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఖరీదైన వైద్య చికిత్స కోసం అప్పులపాలు కాకుండా ఆర్థికంగా ఆదుకోవడమే సీఎం సహాయనిధి ఉద్దేశమన్నారు. అనారోగ్యంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా కృషి చేస్తున్నామని వివరించారు. వైద్య చికిత్సకు భారీగా ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు కొంతమేర ఉపశమనం కలిగిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుతో ఆహార భద్రత..కుటుంబానికి గుర్తింపు

- రేషన్ కార్డుల పంపిణీతో పేదల ముఖాల్లో చిరునవ్వులు
- నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీలో...తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , ఆగస్టు 31:** రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాల్లో కుటుంబానికి ఒక గుర్తింపుగా ఉపయోగపడుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం కందనెల్లి జీపీఆర్ గార్డెన్లో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ స్మార్ట్ కార్డులను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రేషన్ కార్డులు అందించి మాట నిలబెట్టుకుంటున్నామని తెలిపారు.రేషన్ కార్డు అందించడంతో పాటు దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి కుటుంబ సభ్యుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు.పెద్దేముల్ మండలంలో ప్రతి నెల సుమారు రూ.5 కోట్ల విలువైన సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని చెప్పారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంపై భారీగా అప్పులు పెరిగినా ప్రజలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదని విమర్శించారు.తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన ప్రజలకు ఇచ్చిన మాట మేరకు కోట్పల్లి ప్రాజెక్టు అభివృద్ధికి 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయించామని మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు 50% నుంచి 60% శాతం వరకు పూర్తయ్యాయని,రానున్న నాలుగు నెలల్లో పనులను పూర్తి చేసి 14 గ్రామాల్లో సుమారు 9,400 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని, గతంలోనూ నిరుపేదలకు ఇళ్లు, భూములు అందించడంతో పాటు బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రస్తుతం భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఇచ్చే మాటలకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.త్వరలో మహిళలకు నెలకు రూ.2,500 అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ఒకే కుటుంబం ప్రయోజనం పొందిందని, పదవులు, ఆస్తులు, డబ్బులు ఆ కుటుంబానికే పరిమితమయ్యాయని విమర్శించారు.

తాండూరు నియోజకవర్గంలో సుమారు రూ.700 నుంచి రూ.800 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఇప్పటికే కొన్ని రోడ్లకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.రాబోయే రోజుల్లో తాండూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హత ఉన్నప్పటికీ ఇంకా నూతన రేషన్ స్మార్ట్ కార్డులు అందని లబ్ధిదారులను గుర్తించి వారికి కార్డులు అందేలా సర్పంచులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఏ ఒక్క అర్హత కలిగిన కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్,మాజీ డీసీసీబీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, తాండూరు నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఉప్పరి మల్లేషం, కే.గోపాల్, కందనెల్లి సర్పంచ్ భూమే యాదమ్మ, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీవో కే.తిరుమల స్వామి, ఆర్ఐ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, కొమ్ము గోపాల్ రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి, కుర్వ శ్రీనివాస్,డివై. నర్సింహులు, వడ్ల ఆనందం,తట్టేపల్లి కే. నర్సింహులు, శంకర్, జగన్,రాంశెట్టి, ఆయా గ్రామాల సర్పంచులు ఆనంద్ నాయక్,సుమిత్రా రాథోడ్, ఎం.సునీత,బోయిని మంజుల, మ్యాతరి యశోద, గౌరమ్మ, అశోక్, వెంకటేష్, సురేష్ నాయక్, మహమ్మద్ సలాం, బాల్ రాజ్,లొంక రాములు, కందనెల్లి ఉపసర్పంచ్ వాజిద్ మియా, ఆయా గ్రామాల జీపీఓలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, కందనెల్లి నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



- రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..
- మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి

**సి కే న్యూస్,పాలకుర్తి :**
పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను వేగంగా మంజూరు చేసి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు. అలాగే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, రెవెన్యూ సమస్యలు, భూ సంబంధిత అంశాలు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా అందించే చర్యలపై సమగ్రంగా చర్చించారు.

**పాలకుర్తి సమస్యలపై ప్రత్యేకంగా ప్రస్తావన**

సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు గృహనిర్మాణ, రెవెన్యూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా భూములకు సంబంధించిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ దరఖాస్తులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అభివృద్ధి అంశాలపై చర్చ**

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల పరిధిలోని సమస్యలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు పోరిక బలరాంనాయక్, కడియం కావ్య, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దైవచింతనతోనే సమాజంలో శాంతి లభిస్తుంది



- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- రామ్ నగర్ కాలనీలో బొడ్రాయి మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం
- ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 31** షాద్ నగర్ పట్టణంలో రామ్ నగర్ కాలనీలో బొడ్రాయి మరియు పోచమ్మ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. దైవచింతనతోనే సమాజంలో శాంతి లభిస్తుందని కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, బొడ్రాయి పండుగలు ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాణి పాండురంగా రెడ్డి,బీఎస్ సుధీర్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్,చింటు ప్రతాప్ రెడ్డి,ఈశ్వర్ రాజు,చిన్న యాదగిరి,పాలమూకుల చెన్నయ్య,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీ ఆర్ ఎస్ నాయకులు బాలక్రిష్ణ,బాల్ రాజ్,లడ్డు(ఇబ్రహీం),శ్రీను,మల్లేష్,తదితరులు పాల్గొన్నార

# ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్‌రెడ్డి ఉద్యోగ విరమణ




**మధిర ఆగస్టు 31(సీకే న్యూస్)ప్రతినిధి**

మధిర ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహించిన జనార్ధన్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, సీఐ రామ్మూర్తి హాజరై జనార్ధన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జనార్ధన్‌రెడ్డి స్నేహశీలి, నిరాడంబరుడని, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ 40 ఏళ్లపాటు ఎక్సైజ్ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మధిర ఎక్సైజ్ శాఖ సిబ్బంది, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషిస్తే, చట్టనిత్య నేరం,ఏ,ఎస్,ఐ సమియుద్దీన్



**ఆగస్ట్ 31 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం కసాన్ పల్లి తండా లో, సోమవారం నాడు సర్పంచ్ బిక్య నాయక్, అధ్యక్షతన గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు,
ఏఎస్ఐ సమీయోద్దీన్ మాట్లాడుతూ, ఎస్సీ కులం పేరుతో ఉన్నవారిని కులం పేరు పెట్టి దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో, సర్పంచ్ బిక్యా నాయక్, ఉపసర్పంచ్ నిలం రెడ్డి , మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ నాగరాజు, జిపిఓ రతన్ కుమారి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, పోలీస్ కానిస్టేబుల్ దుర్గేష్, లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# పేదలకు సీఎం సహాయనిధి అండ



- పాలకుర్తి నియోజకవర్గంలో 262 మంది లబ్ధిదారులకు రూ.1.05 కోట్ల చెక్కుల పంపిణీ
- అనారోగ్య చికిత్సకు ఆర్థిక భరోసా.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**సి కే న్యూస్,పాలకుర్తి :** అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. చికిత్స కోసం అప్పులపాలై ఆర్థికంగా కుంగిపోకుండా బాధిత కుటుంబాలను ఆదుకోవడమే సీఎం సహాయనిధి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 262 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,05,54,100 విలువైన చెక్కులను అందజేశారు.

**వైద్య ఖర్చులకు ఊరట**

తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఖరీదైన వైద్యం అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం బాధిత కుటుంబాలకు ఎంతో భరోసానిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్యం అనుకోని ఆర్థిక భారాన్ని మోపుతోందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం వారికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని యశస్విని రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వెల్లడించారు. సీఎం సహాయనిధి కోసం వచ్చే దరఖాస్తులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ప్రత్యేకంగా పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా తమ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

**లబ్ధిదారుల కృతజ్ఞతలు**

సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. చికిత్స ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్టు మధు గౌడ్ కూతురు అద్విక పుట్టినరోజు వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- చిన్నారి అద్వికను వెల్కమ్ చెప్తూ కళాకారుల ఆటపాటలు
- పెద్ద ఎత్తున హాజరైన నేతలు, అధికారులు,జర్నలిస్టులు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 31:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలము సీనియర్ జర్నలిస్ట్ జవ్వాజి మధుసూదన్ గౌడ్ కుమార్తె అద్విక మొదటి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కాజా పాషా, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు రవీందర్ యాదవ్,శివశంకర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు,ఎమ్మె శ్రీలత సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై చిన్నారి అద్వికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు చిన్నారి అద్విక నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు.అలాగే ప్రయోజకురాలై మధుసూదన్ గౌడ్ దంపతులకు మంచి పేరు తేవాలని ఆశీర్వాదాలు అందించారు.అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారిని వెల్కమ్ చెప్తూ కళాకారులు చేసిన నృత్యాలు అతిథులను అలరింప చేశాయి.ఈ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మేకగూడ పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,సర్పంచులు గబ్రు చౌహాన్,దయానంద్ గుప్తా,ఎర్రోళ్ల జగన్,బోకుల శ్రీరాములు,గొల్లపల్లి అశోక్, నరసింహారెడ్డి,లలిత గోపాల్ నాయక్,గోవింద్ నాయక్, నాయకులు మొర్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,యువ నాయకుడు నవీన్ చారి,కడల శ్రీశైలం,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణతో పాటు అటవీ ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి




**సీకే ప్రతినిధి అదిలాబాద్:** తెలంగాణ శాసనసభ వన్యప్రాణులు, పర్యావరణ కమిటీ ప్రాథమిక సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సోమవారం అసెంబ్లీ హాలులో జరిగిన తెలంగాణ శాసనసభ వన్యప్రాణులు మరియు పర్యావరణ కమిటీ ప్రాథమిక సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతతో పాటు అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు, గిరిజనుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. వన్యప్రాణులను కాపాడటం ఎంత ముఖ్యమో.. అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న ప్రజల జీవనోపాధి, హక్కులు మరియు అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

బోథ్ నియోజకవర్గం అటవీ సంపద, వన్యప్రాణులు మరియు గిరిజన జనాభా పరంగా ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు, వన్యప్రాణుల వల్ల పంటలు మరియు ఆస్తులకు కలుగుతున్న నష్టం, రహదారులు, మౌలిక వసతులు, జీవనోపాధి తదితర సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## దశదిన కార్యక్రమం లో పాల్గొన్న గురుప్రసాద్



**మధిర ఆగస్టు 31(సికె న్యూస్)ప్రతినిధి** మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం రామన్న పాలెం గ్రామంలో పంచాయతీ వార్డు సభ్యులు మదుపల్లి ప్రసాద్ మాతృ మూర్తి కీ:శే రాలు మరియమ్మ దశదిన కార్యక్రమం లోలి రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ నాయకులు మరియు గురుఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ పాల్గొని ఘనంగా నివాళు లర్పించారులి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపి ఓదార్చారుఈ కార్యక్రమంలో కొత్తపల్లి గురుప్రసాద్ తో పాటు బొబ్బిల్లపాటి రమేశ్ బొబ్బిల్లపాటి బాబు రావు, కొత్తపల్లి ప్రభాకర్, కొత్తపల్లి సుందర్ రావు, కొండూరు కృష్ణ మూర్తి , కొత్తపల్లి ఉదయ్ కుమార్, వేల్పుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారులి,

## నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**అత్తాపురం మహేందర్ రెడ్డి**

**బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు**

**ప్రజాస్వామ్యంలో దాడులకు, బెదిరింపులకు తావులేదు**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 31** నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ,భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడం సహజం. అయితే రాజకీయ విభేదాలకు దాడులు, బెదిరింపులు పరిష్కారం కాదని స్పష్టం చేస్తున్నాం.ఎమర్జెన్సీ ముగిసి దశాబ్దాలు గడిచినా, ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ధోరణి ఎక్కడ కనిపించినా దానిని ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలి. భావజాలాన్ని భావజాలంతోనే ఎదుర్కోవాలి దాడులతో కాదు.

బీజేపీ కార్యాలయాలపై దాడులు చేయడం ద్వారా మా కార్యకర్తలను భయపెట్టగలమని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమ మాత్రమే. దాడులకు లొంగకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో మా ప్రశ్నలను కొనసాగిస్తాం.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య విలువలు, చట్టపరమైన వ్యవస్థ, పరస్పర గౌరవం కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ప్రజాస్వామ్యాన్ని బలపరచేది దాడులు కాదు ప్రజల తీర్పు, చట్టబద్ధమైన పోరాటం, సుస్థిరమైన ప్రజాభిప్రాయం.

## మధిర కోర్టులో మెగా లోక్ అదాలత్ విజయవంతానికి సన్నాహక సమావేశం



**మధిర, ఆగస్టు 31(సికె న్యూస్)ప్రతినిధి**

మధిర లో 2026 సెప్టెంబర్ 12వ తేదీన మధిర కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి మధిర కోర్టు న్యాయమూర్తి శ్రీమతి దీప్తి వేముల గారి ఆధ్వర్యంలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేలా తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల్లో రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించడం, ఇరుపక్షాల సమ్మతితో వివాదాలను సత్వరమే పరిష్కరించే విధానంపై చర్చించారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన, సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునే అవకాశం ఉందని న్యాయమూర్తి శ్రీమతి దీప్తి వేముల గారు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

మెగా లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, క్రిమినల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు తదితర రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో వైరా ఏసీపీ ఎస్ సారంగపాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చావలి రామరాజు,వాసంశెట్టి కోటేశ్వరావు, జ్ఞానేష్, ఏపీపి జన్ను భద్రయ్య,మాధురి తదితరులు , కోర్టు సిబ్బంది మరియు అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు అధికారులు పాల్గొని మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రజలు మరియు కక్షిదారులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకొని తమ పెండింగ్ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

## రూ.1.90 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

**కేసముద్రంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, సీతక్క**



**సి కే న్యూస్,కేసముద్రం :** కేసముద్రం మండల కేంద్రంలో రూ.1.90 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం ప్రారంభించారు. అనంతరం విద్యుత్ ఉపకేంద్ర ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుతో కేసముద్రం మండల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు లో-వోల్టేజీ సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను అందించేందుకు ఈ సబ్‌స్టేషన్ కీలకంగా ఉపయోగపడనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సీఎండీ వరుణ్‌రెడ్డి, ఎస్పీ డాక్టర్ శబరిష్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- గాజీపూర్ లో ఘనంగా శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగ దేవత ప్రతిష్ఠాపన మహోత్సవం
- భక్తిశ్రద్ధలతో ముగిసిన మూడు రోజుల వేడుకలు.. -చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన.....తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , ఆగస్టు 31:**వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో

శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి,నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,గ్రామస్తుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు సోమవారం ముగిశాయి.

**వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ఠాపన**

మహోత్సవం చివరి రోజు ఆవాహిత దేవతా పూజనం, మూలమంత్ర ఆహ్వానం, శయ్యాధివాసం, కూర్మశిలా పిండికా సంస్కారం, న్యాస యంత్ర స్థాపన, మూర్తి ప్రతిష్ఠ, ప్రతిష్ఠాంగ హోమం, మూర్తి పూజ, విసర్జనం, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

**భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం**

మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు, గ్రామస్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలతో గాజీపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



**శ్రీ చెన్నకేశవ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

మహోత్సవం ముగింపు కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ వెంకట చెన్నకేశవ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామస్తులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. గ్రామస్తులతో కాసేపు ముచ్చటించి ఆలయ అభివృద్ధి, గ్రామానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మహోత్సవాన్ని గ్రామస్తులు ఐక్యంగా నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజీపూర్ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల హేమలత లాల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, మాజీ డీసీసీబీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పి.నారాయణ రెడ్డి, తాండూరు నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు,సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డి, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి, ఇందూర్ ప్రకాష్, మధుసూదన్ రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ. నసీరోద్దీన్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆవుసుల రవికుమార్, బిచ్చన్న, నాగభూషణం, వెంకటయ్య, ఇతర నాయకులు,మహిళలు,గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలపై నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు వద్దు
- క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
- 780 మంది రైతులకు భూ ఆధార్ పట్టా పాస్‌పుస్తకాల పంపిణీ
- భూభారతితో శాశ్వతంగా భూ సమస్యలకు పరిష్కారం: మంత్రి పొంగులేటి

**సి కే న్యూస్ : మహబూబాబాద్ :** అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాలపై అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం కల్పించవద్దన్నారు. ప్రతి నిర్ణయంలో చట్టపరమైన అంశాలను పరిశీలించి, ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని ఆదేశించారు.



**క్షేత్రస్థాయిలో తనిఖీలు**

అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రి సూచించారు. ప్రతి నెల కనీసం ఒకటి, రెండుసార్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంస్కరణ ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, జవాబుదారీతనంతో సేవలు అందించాలని అన్నారు.

**భూభారతితో శాశ్వత పరిష్కారం**

అనంతరం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో రైతులకు మంత్రి పొంగులేటి పట్టా పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నారాయణపురంలో 780 మంది రైతులకు భూ ఆధార్ పట్టా పాస్‌పుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తి నియోజకవర్గంలోని 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాల భూమికి పట్టాలు అందించామని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో సుమారు 125 సంవత్సరాల క్రితం నిర్వహించిన భూ సర్వే అనంతరం మరోసారి సమగ్రంగా సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలోని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇళ్లే ప్రభుత్వానికి గుర్తింపు**

తెలంగాణలోని ప్రతి మారుమూల ప్రాంతానికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిన గ్రామాలు, వార్డుల్లోనే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

**రూ.1.90 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం**

కేసముద్రం మండల కేంద్రంలో రూ.1.90 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో మొక్క నాటారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి ప్రజలకు, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

**పలు ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపన**

ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు ఒకే చోట సులభంగా అందేలా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్,కడియం కావ్య,ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్య మురళీనాయక్, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మామిడాల యశస్విని రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీత తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం నాయకత్వంలో నెరవేరినది



## మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు గద్వాల నియోజకవర్గం

మల్దకల్ మండలం పరిధిలోని దాసరి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు.

దాసరి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నర్సింహులు మరియు మునిస్వామి లకు నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే తనయుడు కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....**

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, దివాకర్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, నాయకులు , జంబు వెంకటేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్నూరు కాపు మహిళా టౌన్, మండల కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక



**మధిర ఆగస్టు 31(సికె న్యూస్)**మధిర సోమవారం నాడు మధిరలోని మున్నూరు కాపు కార్యాలయం వద్ద మధిర మహిళా టౌన్, మండల కమిటీలను మధిర నియోజకవర్గ అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**మధిర టౌన్ మహిళా కమిటీ**

అధ్యక్షురాలుగా వేముల శ్రీదేవి, ఉపాధ్యక్షురాలుగా మందడపు వెంకటరావమ్మ, ప్రధాన కార్యదర్శిగా పగడాల శంకరమ్మ, కోశాధికారిగా పుప్పాల పద్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా హనుమంతుల వనిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**మధిర మండల మహిళా కమిటీ:**

అధ్యక్షురాలుగా తోట దీపకళ, ఉపాధ్యక్షురాలుగా ఆళ్ళ సుష్మ ప్రధాన కార్యదర్శిగా కొట్టే విజయలక్ష్మి, కోశాధికారిగా వట్టివెల్ల త్రివేణి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామిశెట్టి రజినిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు మహిళా కమిటీలను బలోపేతం చేస్తున్నామని, మహిళల భాగస్వామ్యంతోనే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నూతన కమిటీలు మహిళా సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మధిర టౌన్ అధ్యక్షుడు దేవిశెట్టి కృష్ణ, మధిర మండల అధ్యక్షుడు రంగశెట్టి చిరంజీవి 19వ వార్డ్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, పసుపులేటి సత్యనారాయణ, జున్ను సుదర్శన్ ,సిధా కృష్ణ ,చెన్నం స్వామి, రామిశెట్టి నాగేశ్వరరావు, పాలెపు వెంకటేశ్వర్లు, లంకె మల్ల నాగేశ్వరరావు, చిన్న వెంకటేశ్వర్లు, వీరంశెట్టి సీతారామయ్య ,ఎక్కటీల కృష్ణారావు, ధర్మపురి నరసింహారావు, ఎడ్ల సాంబయ్య, కోల కొండ, నీలం వెంకటేశ్వర్లు , రామిశెట్టి శ్రీనివాసరావు, నల్లగొండ నరసింహారావు, ఇల్లూరి నవీన్, పగడాల శివ నాయకులు పాల్గొన్నారు.ం

# అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన కోరం కనకయ్యను సత్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్ ఆగస్టు 31,**ఇల్లందు ప్రతినిధి : -

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజా భవన్‌లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన కోరం కనకయ్యను ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర ప్రగతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు ఎమ్మెల్యే కనకయ్య ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ం

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న

**గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరితా తిరుపతయ్య**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**గద్వాల్ నియోజకవర్గ పరిధిలోని ఈడిగోనిపల్లి గ్రామంలో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, పూజా కార్యక్రమంలో పాల్గొని గృహస్థులకు శుభాకాంక్షలు తెలిపి, వారి తేనెటి విందులో పాల్గొనడం జరిగింది.

గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,ఆనంద్ గౌడ్, ఈడిగోనిపల్లి సర్పంచ్ రమేష్,ఇమనేలు, చింతలకుంట జనార్ధన్ , కృష్ణ, కొండపల్లి ఈశ్వర్ అయ్యప్ప మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎన్ఎండిసి హాఫ్ మారథాన్‌లో.. ఖమ్మం లాకారం రన్నర్స్ గ్రూప్ సత్తా.



సి కే న్యూస్ :ఇండియాలో రెండవ అతిపెద్ద రన్‌గా గుర్తింపు పొందిన చీవీణజ హాఫ్ మారథాన్ 15వ ఎడిషన్‌లో లాకారం రన్నర్స్ గ్రూప్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ నుంచి ప్రారంభమైన 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ పరుగును 2 గంటల 20 నిమిషాల్లో పూర్తి చేసి, గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఫినిషింగ్‌కు చేరుకున్నారు. అనంతరం అక్కడే క్లోజింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ హాఫ్ మారథాన్‌లో ఈశ్వరరావు, ఉపేందర్, రామారావు, రమేష్, శేషగిరిరావు, బాబురావు, సునీల్ కుమార్, నరేష్ పాల్గొని 21 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా పూర్తి చేశారు. కఠినమైన పరుగును నిర్ణీత సమయంలో పూర్తి చేసిన లాకారం రన్నర్స్ గ్రూప్ సభ్యులకు మెడల్స్ అందజేశారు. దీంతో రన్నర్స్ గ్రూప్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి, యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించేందుకు మారథాన్‌లు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రన్ ఈవెంట్లలో పాల్గొని తమ ప్రతిభను చాటుతామని పేర్కొన్నారు.ం

## బోత్ ఎక్స్ రోడ్ వద్ద సోలార్ లైట్ ఏర్పాటుకు ఎంపీ గోడం నగేష్ ఆదేశాలు.



సికె. న్యూస్ బోథ్ జాతీయ రహదారి బోత్ ఎక్స్ రోడ్ వద్ద రాత్రి సమయాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గౌరవ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ దృష్టికి బొత్ సోనాల మండలాల ప్రజలు సోలార్ లైట్ ఏర్పాటు చేయించాలని విన్నవించడంతో నిన్న ఎక్స్ రోడ్ వద్ద సర్వీస్ రోడ్ ఇరువైపులా ఎంపీ పరిశీలించి జాతీయ రహదారుల పిడి గారికి వారం రోజుల లోపు సౌర లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. వారితో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు గారు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జివి రమణ, సీనియర్ నాయకులు గాదె శంకర్, బొండ్ల వెంకట్ స్వామి , రాజేశ్వర్ తదితరులు ఉన్నారూ

## గిరి పల్లేలో నోవోంగ్ పూజ



సికె. న్యూస్ బజార్హత్నూర్బజార్ హత్నూర్ మండలంలోని చింతలసాంగ్వీ గ్రామంలోని సిడాం పరివారం ఆదివాసి లు ఘనంగా నోవోంగ్ (కోత్తది పాత్తిది) పూజ చేసారు .గిరిజన గుడెల్లో అనాదిగా వస్తున్న ఆచారాలను నెటికి పాటిస్తున్నారు .కోత్తగా పండించిన పంటలు పండ్లు,కురగయలను కుల దెవతలైన పేర్సపేన్,సతిక్ దేవతలకు సమర్పిస్తారు .సామల బియ్యంని నెయ్యి తో ప్రతెకంగా తయారుచేసిన నైవెద్యం, మినుములు గారెలు నైవెద్యం సమర్పిస్తారు .ఆ తర్వతనె కురగయలు,పండ్లను తినడం ప్రారంభిస్తారు .పంటలు సంవృదిగా పండుతాయని వారి నమ్మకం .కార్యక్రమంలో సుభాష్,హన్మంతు,భీమన్న, లక్ష్మన్,యాదవ్,తుకారాం, బండు,మహిళలు సిడం పరివారం వారు ఫాల్గోన్నరు

## కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు నీ మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా లో అల్లంపూర్ హరిత హోటల్ నందు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చిన ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ-సర్వే పకడ్బందీగా చేపట్టాలి.




భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్.

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 31,జిల్లాలో భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్వో పద్మావతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగానే రీ-సర్వే చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టంపై అవగాహన పెంచుకుని నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. గ్రామసభల ద్వారా పట్టాదారులకు ముందుగా సమాచారం అందించి గ్రామ సరిహద్దులను నిర్ణయించాలని సూచించారు.

గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ భూములను సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో గుర్తించాలన్నారు. సర్వే సమయంలో ఫీల్డ్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

సర్వే, కో-రిలేషన్ స్టేట్‌మెంట్, నోటీసుల జారీ ప్రక్రియలను సమాంతరంగా చేపట్టి రైతులకు సకాలంలో నోటీసులు అందించాలని ఆదేశించారు. రీ-సర్వేపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, వారి సహకారంతో పనులను పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

భూభారతి దరఖాస్తుల్లో భూమి విస్తీర్ణం వివరాలను రికార్డులతో సరిపోల్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను వందశాతం పరిష్కరించేలా ఎంపీడీవోల సహకారంతో తహసీల్దార్లు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఔతీఓఅస్త్ర

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఎంపీడీవోల సమీక్షలో కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, ప్రతి లబ్ధిదారుడి ఇల్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ ఎంపీడీవోలను ఆదేశించారు.

సోమవారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లు, వివిధ కారణాలతో నిలిచిపోయినవి, స్లాబ్ దశలో ఆగిపోయిన నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్‌రామ్, ఎంపీడీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓ రబ్బా.. మళ్లీ వేశాడు సాంగు!

- జర్నలిస్ట్ కేపీ 9వ పాట విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కేపీ అంటేనే ఓ అద్భుతం అంటూ ఎమ్మెల్యే ప్రశంసలు
- అభిమానుల కళాభివందనం.. ఆకట్టుకున్న 'ఓ రబ్బా వేసుకున్నో కిల్లి' పాట

సి కే న్యూస్ షాద్‌నగర్:ఆగస్టు 31



జర్నలిస్టుగా ప్రజా సమస్యలను తన అక్షరాలతో వెలుగులోకి తీసుకువస్తూనే, కళాకారుడిగా తన ప్రతిభను చాటుకుంటున్న జర్నలిస్ట్ కేపీ మరోసారి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించారు. 70వ దశకంలో విడుదలైన యుగంధర్ చిత్రంలోని ఎన్టీఆర్ పాడిన ప్రముఖ గీతం 'ఓ రబ్బా వేసుకున్నో కిల్లి' పాటను ఆధునిక హంగులతో రూపొందించి తన 9వ పాటగా కేపీ విడుదల చేశారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మొబైల్ అడ్డాలో జరిగిన కార్యక్రమంలో పాటను ఆవిష్కరించారు. పాటను వీక్షించిన అతిథులు, అభిమానులు ఈలలు వేస్తూ కేపీ అభినయాన్ని ఆస్వాదించారు.

గతంలో డాన్స్ మాస్టర్ రాజు నిర్వహణలో కేపీ రూపొందించిన పాటలు జనాదరణ పొందగా, అదే తరహాలో తాజా పాటను కూడా అద్భుతంగా చిత్రీకరించారు. పాత పాటకు గౌరవం ఇస్తూనే ప్రస్తుత తరం ప్రేక్షకులను ఆకట్టుకునేలా చక్కటి సెట్టింగ్స్, నూతన శైలిలో పాటను రూపొందించడం విశేషంగా నిలిచింది.

ఈ పాటకు కేపీ సతీమణి శ్యామల నిర్మాతగా వ్యవహరించారు. వర్ధమాన నటి మీను జయసుధ పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. డాన్స్ మాస్టర్ రాజు ఆధ్వర్యంలో పాట చిత్రీకరణ జరిగింది.

కేపీ అంటేనే ఓ అద్భుతం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా బెదరకుండా ఒకవైపు జర్నలిస్టుగా తన అక్షరాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, మరోవైపు కళాకారుడిగా తన ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకుంటున్న కేపీది ప్రత్యేకమైన ప్రయాణమని అన్నారు.

పాట.. మాట.. ఆట.. ఇలా అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేస్తున్న కేపీ రూటే వేరని ప్రశంసించారు. ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఈ పాటను చూస్తున్న సమయంలో అన్నింటినీ మరిచిపోయి ఆస్వాదించానని తెలిపారు.

గతంలో ఎందరో మహానటులు నటించి మెప్పించిన పాత పాటలను నేటి తరానికి అనుగుణంగా కొత్తగా చిత్రీకరించి అందిస్తున్న కేపీని ఎమ్మెల్యే అభినందించారు. కొందరు కొన్ని రంగాల్లో మాత్రమే ప్రతిభ చూపగలరని, కానీ కేపీ తలుచుకుంటే ఏ రంగంలోనైనా తన ప్రతిభను చాటుకోగలరని ప్రశంసించారు.

ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించిన కేపీ సతీమణి శ్యామలను కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. నిరంతరం కష్టపడి జీవితాన్ని సాగిస్తున్న కేపీ కుటుంబం ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కేపీ నుంచి మరిన్ని మంచి పాటలు రావాలని కోరుకున్నారు.

ఘనంగా కార్యక్రమం

మొబైల్ అడ్డాలో జరిగిన ఈ పాట విడుదల కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్, బాబర్ ఖాన్, తాండ్ర విశాల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, జర్నలిస్టులు, కేపీ మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాటను వీక్షించి కేపీకి అభినందనలు తెలిపారు.

## గద్వాల రైల్వే అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల



రూ.66 కోట్లతో మరో ఆర్ఓబీ.. 2027 ఏప్రిల్ నాటికి అభివృద్ధి పనులు పూర్తి

అమృత్ భారత్ పథకంలో రూ.42.82 కోట్లతో గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

గద్వాల: తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు.

**తెలంగాణలో రైల్వే అభివృద్ధికి భారీ నిధులు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 12 ఏళ్లలో రైల్వే రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి ఏడాదికి సుమారు రూ.886 కోట్లు ఖర్చు చేయగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2025--26లోనే రూ.5,454 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

2009--2014 మధ్య ఏడాదికి సగటున 87 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లు నిర్మించగా, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాది సగటున 888 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ల నిర్మాణం జరుగుతోందన్నారు. తెలంగాణలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం 520 ఆర్ఓబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు.

తెలంగాణకు 100 కొత్త రైళ్ల

## బస్సు బంద్.. ఆటోలే దిక్కు!



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

నాలుగు రోజులుగా బిజ్వారం విద్యార్థుల అవస్థలు.. గద్వాలకు ఆటోల్లో ప్రయాణం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామానికి గత నాలుగు రోజులుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గద్వాల పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సమయానికి అందుబాటులో లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రతిరోజూ బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు సమయానికి బస్సు రాకపోవడంతో ఆటోల్లో గద్వాలకు వెళ్లాల్సి వస్తోంది. ఆటో ఛార్జీల భారం పడటంతో పాటు, ఎక్కువ మంది విద్యార్థులు ఒకే వాహనంలో ప్రయాణించాల్సి వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా బిజ్వారం గ్రామానికి బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించి, ఉదయం వేళల్లో నిర్ణీత సమయానికి బస్సు నడిపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులకు

సికె. న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

రేపు ఉదయం 11:00 లకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రెస్ మీట్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం (ప్రజా పాలన) తెలంగాణలో 1,000 రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం సాధించిన ప్రధాన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై మాజీ ఎంపీ శ్రీ సోయం బాపురావు గారి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించబడుతుంది.

తేదీ: 01-09-2026, మంగళవారం

సమయం: ఉదయం 11:00 గంటలకు

వేదిక: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, ఆదిలాబాద్

కావున ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మనవి .

